# యాచారంలో అసంతృప్తిగా మంత్రుల పర్యటన

**-కనిపించని విద్యాశాఖ మంత్రి.. -సుడిగాలి పర్యటన కార్యకర్తలలో నిరుత్సాహం**

**యాచారం ఆగస్టు 17,ప్రభాతవార్త :** ఎంతో ఉత్సహాంగా మంత్రులకోసం ఏదిరిచూసిన నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధిలకు పర్యటన పది నిమిషాలలో పూర్తి కావడంతో నిరుత్సహానికి గురైన బిఆర్ ఎస్ శ్రేణులు. గురువారం యాచారం మండల కేంద్రంలో 2కోట్ల నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రం భవన శంకుస్థాపన కార్యక్రమానికి ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు,విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి,జడ్పిచైర్మన్ అనితారెడ్డి ముఖ్యఅతిథులుగా హారైనారు. ఉదయం నుండి ఎంపిపి కోప్పుసుకన్యభాష,జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మ యాదయ్య,తహాసిల్దార్ శ్రీకాంత్‌రెడ్డి,ఎంపిడివో విజయలక్ష్మి,వైధ్య అధికారినిలు ఉమాదేవి,రాజ్యలక్ష్మిలు,సిఐ సైదయ్య పరివేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు.మంత్రి హారిష్‌రావు రాకకోసం ఏదురుచూస్తున్న బిఅర్‌ఎస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి నేలకోంది.మంత్రి సబితాఇంద్రారెడ్డి వాహానం నుండి బయటకు రాలేదని కోందరు ఆరోపించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# మూడు గంటల కరెంటు ప్రభుత్వాలు కావాలా..
# కెసిఆర్ ప్రభుత్వం కావాలా..?

- వైద్యారోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు
- నియోజకవర్గంలో రూ.68.21కోట్లతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- త్వరలో విఓఏ,ఆర్పిల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తాం
- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మరోసారి గెలిపించాలి
- ఇబ్రహీంపట్నం,మహేశ్వరం నియోజకవర్గాల మధ్యలో మెడికల్ కళాశాల,ఆసుపత్రి ఏర్పాటు
- ఫాక్స్‌కాన్‌తో ఇబ్రహీంపట్నం,మహేశ్వరం నియోజకవర్గాలకి లబ్ధి : మంత్రి సబితాఇంద్రారెడ్డి



ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్ రావు,రామోజి సంస్థల ఎండి విజయేశ్వరి, మంత్రి సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు

**ఇబ్రహీంపట్నం, అగస్టు 17, ప్రభాతవార్త:** మూడు గంటల కరెంటు,బోరు మోటర్లుకు మీటర్లు పెట్టమనే ప్రభుత్వాలు కావాలా..? ఏడాదికి మూడు పంటలు పండించమనే కేసిఆర్ ప్రభుత్వం కావాలా..? ఏవరు కావాలో రైతులే తేల్చుకునే సమయం ఆసన్నమయ్యిందని వైద్యారోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.నియోజకవర్గంలోని రూ.68.21కోట్లతో చేపట్టినని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపన కార్యక్రమాలను ప్రారంభించారు..రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బోంగుళూర్ కళ్లెం జంగారెడ్డి గార్డెన్స్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు,విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మరోసారి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని వసతులతో వంద పడకల అసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి వారం రోజుల్లో నిధులు కేటాయిస్థామని వైద్యారోగ్య,ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మహిళల కష్టాన్ని చూడలేక ఇంటింటికి మంచినీరు అందిస్తున్న ఘనత కేసిఆర్‌దేనని అన్నారు.బిడ్డ కడుపులో ఉన్నప్పుడు 4వ నెల ఒకటి,7వ నెల ఒకటి న్యూట్రీషన్ కిట్లు,పుట్టినాక కేసిఆర్ కిట్లు, అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమేనని కొనియాడారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి కోరిక మేరకు రంగారెడ్డి జిల్లాలోని 89వేల మంది లబ్దిదారులకు త్వరలో అభయహస్తం డబ్బులు వాపస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.త్వరలో విఓఎ,ఆర్‌పిలకు జితాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిచేవిదంగా చర్యలు తీసకోనున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలకు పావులా వడ్డీ డబ్బులు త్వరలో ఇవ్వనున్నట్లు వివరించారు.కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ తో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.లక్ష ఆర్థిక సహాయంతో పెద్దదిక్కులా కెసిఆర్ నిలిచారని కొనియాడారు.సొంతింటి కళనేరవేర్చడానికి వారం రోజుల్లో గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం,మహేశ్వరం నియోజకవర్గాల మధ్యలో మెడికల్ కళాశాల,అన్ని వసతులతో ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని దండుమైలారం,అబ్దుల్లాపూర్మెట్‌లో ఆరోగ్య మహిళా అసుపత్రిని ఏర్పాటు చేసినట్లు అందులో వైద్యులతో సహ సిబ్బంది మహిళలే ఉంటారని వివరించారు.ఫాక్స్‌కాన్‌తో ఇబ్రహీంపట్నం,మహేశ్వరం రెండు నియోజకవర్గాలకి లబ్ధి చేకూరుతుందని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో రూ.15కోట్లతో విషన్ భగీరథ పతకం ద్వార పూడికతీయడంతో జలకళ సంతరించుకుందని అన్నారు.సెర్ప్,మెప్మ, విఓఎ, ఆర్పిలకు కూడ ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి హరీష్ రావుని కోరారు.గతంలో ఏ అధికారులోచ్చిన ఇబ్రహీంపట్నం చెరువును చూపించి కరువు ప్రాంతంగా ప్రకటించేవారని జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.కేసిఆర్ ప్రభుత్వంలో గ్రామల చాలా అభివృద్ధి చేసిందన్నారు.ఎంకేఆర్ ఫౌండేషన్‌తో 11వందల మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జెడ్పిచైర్‌పర్సెన్ తీగల అనీతారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,ఎంపిపి కృపేష్,నర్మద,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,వివిధ మున్సిపాలిటీల చైర్మెన్‌లు,గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటసిలు,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం...

ఇబ్రహీంపట్నం మండలంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు,విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిల చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని శేరిగూడలో బస్తీ దావఖాన,సాగర్ హైవే నుండి బిడిఎల్ రోడ్డు,ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల,పాఠశాల భవనం, ఆర్డిఓ కార్యాలయాన్ని ప్రారంభించారు.ట్రైబల్ వెల్ఫేర్ డార్మెట్రికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి,ఈర్డిఓ అనందరెడ్డి,రామోజి సంస్థల ఎండి విజయేశ్వరి, తహసీల్దార్ చంద్రకళ,మున్సిపల్ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి,ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వీరత్వం
# తెలంగాణకు ఆదర్శం

**-ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటు చేస్తాం**

**-రాష్ట్ర ఏక్సైజ్ క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి**



కెజిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**చేవెళ్ళ, ఆగస్టు 17, ప్రభాతవార్త**

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వీరత్వం తెలంగాణకు అదర్శమని, తెలంగాణ గౌడలందరూ అయనను అడుగుజాడల్లో నడుచుకోవాలని రాష్ట్ర ఏక్సైజ్ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహంను అవిష్కరించారు.అనంతరం కెజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఏక్సైజ్ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నగరంలోని ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహంను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. రాజరికపు వ్యవస్థ నీడలో జమీందార్ల ఆరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. దళిత బహుజనులు ఎకమై పోరాడితేనే రాజ్యాదికారం సాదించవచ్చని నిరూపించిన సామాన్యమానవుడన్నారు.అనాటి సమాజంలో నెలకోన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా రచ్చబండలను ఏర్పాటు చేసి ఏకం చేసి పోరాడిన మహదీరుడు పాపన్నగౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యుజియంలో విగ్రహంను ఏర్పాటు చేశారన్నారు. స్వరాష్ట్రంలో వీరుల చిరత్రను భవిష్యత్తు తరాలకు అందించాలనే తపనతో సిఎం కెసిఆర్ బిలాషాపూర్‌లో పాపన్న కోట అభివృద్దికి రూ కోటి మంజూరు చేశారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని వర్ధింతిని టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్ని రంగాల్లో కులవృత్తులను అర్దికంగా సహయం చేసి అన్ని విదాలుగా అదుకుంటున్నామన్నారు.అన్ని రంగాల్లోని కులవృత్తుల వారు ముందుకు సాగాలన్నారు. గౌడ్ కులస్తులకు రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. పాపన్నగౌడ్ అశయాలను కోనసాగించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి రంజీతరెడ్డి, చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య, విద్యామౌళిక వసతుల మాజీ చైర్మన్ నాగేదందర్‌గౌడ్, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, మాజీ ఎంపిపిలు బాల్‌రాజ్, రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్,నాయకులు ప్రశాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ నర్సింలు, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, కేసారం సర్పంచ్ రమేష్‌గౌడ్, పంఘం చైర్మన్ పల్లేరవీ, బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచులు రాంచద్రయ్యగౌడ్, సంఘం నాయకులు కాసుల రాఘవేందర్‌గౌడ్, కాసుల రాముగౌడ్, ప్రకాష్‌గౌడ్, మాదవగౌడ్, రాముగౌడ్, శ్రావణ్‌గౌడ్, మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్యగౌడ్, రాజమల్లేష్‌గౌడ్, స్వామిగౌడ్,దనుంజయ్‌గౌడ్,తాళ్ల కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహన్ని అవిస్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి రంజీత్‌రెడ్డి

## అభివృద్ధిని చూసి బిఆర్‌ఎస్ పార్టీలోకి : మంత్రి మల్లారెడ్డి



బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 17. ప్రభాతవార్త ః**

మేడ్చల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్దిని చూసి ఇతర పార్టీల నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ మున్సిపాలిటిలోని 2 వ వార్డు పరిధి అత్వెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గోగికర్ హరి, గోగికర్ చందులు మంత్రి మల్లారెడ్డి సమక్ష్యంలో బిఆర్‌ఎస్‌లో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్ర ఆదర్శవంతంగా మారిందని అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న సత్వరమే పరిష్కరించే విదంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బిఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, వార్డు అధ్యక్షుడు ఈశ్వరయ్య, పార్టి బీసీ సెల్ అధ్యక్షుడు రవి కుమార్, నాయకులు సత్యనారాయణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్‌ను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ హరీష్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :** ఈనెల 19న జిల్లాలో 5కె రన్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ హరీష్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 19న ఉదయం 6 గంటలకు జిల్లాలోని ఐ ఓటు ఫర్ షూర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5 కె రన్‌ను విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, చేవేళ్ల, శేరిలింగంపల్లి, ఎల్.బి.నగర్, కల్వకుర్తి నియోజకవర్గల పరిధిలో నిర్వహించనున్న 5 కె రన్ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు సర్దార్ పాపన్న జయంతి..మంత్రి మల్లారెడ్డి రాక

**ఘట్‌కేసర్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం బహుజనధీరుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ పాపన్న చౌరస్తాలోని సర్దార్ పాపన్న విగ్రహానికి పూల మాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పారు. ఉదయం 10:30 గంటలకు జరిగే కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేస్తున్నారని,ప్రజాప్రతినిధులు,నాయకులు గౌడ సంఘాల పాల్గొనాలని శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు.

# క్రీడా ప్రాంగణాల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలదే

**-పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా**



కండ్లపల్లి స్టేజీవద్ద నీలగిరి కేఫ్‌ను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ,గ్రామీణాభి సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా,కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

పూర్తయిన క్రీడా ప్రాంగణాల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలదేనని పంచాయతీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పల్లె ప్రగతి,తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,హరితహారంపై జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,సెర్ప్ సీఈఓ గౌతమ్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకొని అందులో గ్రామీణ యువత ప్రతి రోజు క్రీడలు ఆడుకునే విధంగా సౌకర్యవంతంగా ఉంచాలన్నారు.వర్షాలు పడ్డప్పుడు,గడ్డి మొలచినప్పుడు వెంటనే తొలగించే పూర్తి బాధ్యత గ్రామపంచాయతీలదేనని అన్నారు.జిల్లాకు కొత్తగా 269 గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగిందని అట్టి భవనాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో గల రైతు ఉత్పత్తిదారుల కంపెనీల ఆర్థిక అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని సూచించారు.రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లు,హార్వెస్టర్లకు అద్దెకు వచ్చి కంపెనీకి లాభాలు వచ్చేటట్లు చూడాలన్నారు.ఇందుకుగాను ఏపిఎంలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులను అనుసంధానం చేయాలని సూచించారు.ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టి అనుకున్నంతగా లాభాలు అర్జించకుంటే అర్థం లేదన్నారు.ఐదు మాసముల తర్వాత తిరిగి వస్తానని అప్పటివరకు అన్ని రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలలో పురోగతి కనిపించాలని సూచించారు.సెర్ప్ సీఈఓ గౌతమ్ మాట్లాడుతూ...ఆహార ఉత్పత్తిదారులపై దృష్టి సారించి వారికి వ్యాపార పరంగా అభివృద్ధి పరిచేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని సూచించారు.వారి పెట్టుబడికి వచ్చే ఆదాయంపై దృష్టి సారించి ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చూడాలన్నారు.ప్రధానమంత్రి సూక్ష్మ,ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ (పిఎంఎఫ్ఎంఈ) పథకం పై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని అన్నారు.2023-2024 సంవత్సరమునకు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆహార ఉత్పత్తిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్‌లను అందించడం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామీ పథకం కింద ఎప్పటికప్పుడు పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులన్నీ గ్రౌండ్ చేయడం జరిగిందని వచ్చే రెండు మాసాలలో పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు.తాండూరులోని మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి 47 లక్షలు పెట్టుబడి పెట్టి రైతులకు ఉపయోగపడే విలువైన యంత్రాలను తెప్పించడం జరిగిందని అట్టి వ్యవసాయ పరికరాలను మార్కెట్ ధర కంటే తక్కువకు రైతులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పెంచుకోవాలన్నారు.ఎంపిడివోలు,ఎంపివోలు,ఏపిఓలు ,ఏపిఎంలు వారికి సేవలు అందించి లాభాలు చేకూరేలా సహకరించాలన్నారు.గురువారం ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని పూడూరు, కోటిపల్లి,తాండూరు మండలాలలో విస్తృతంగా పర్యటించి సెర్ప్ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో సర్ప్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు వారి ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను వారు పరిశీలించారు.అంతకుముందు పూడూరు మండలంలోని కండ్లపల్లి గేటు వద్ద సర్ప్ వారి సహకారంతో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.5.15 లక్షల రుణం పొంది నిర్వహిస్తున్న నీలగిరి కేఫ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ...వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకొని ఆర్థికంగా లాభపడాలన్నారు.అదేవిధంగా మన్నెగూడ వద్ద గల వెజ్ నర్సరీని ,వజ్ర మిని దాల్ మిల్లును సందర్శించి వ్యాపార పరంగా ఎలా అభివృద్ధి చెందాలో అనే విషయాలపై వారికి తగు సలహాలు సూచనలు అందజేశారు.వజ్ర మినీ దాల్మిల్ అనే బ్రాండ్‌తో కబుర్లు తయారు చేసి అమ్ముకుంటే మంచి గుర్తింపు వస్తుందని సూచించారు.కేరెల్లిలోని అనంత పద్మనాభ పిండి, పసుపు,కారం సందర్శించారు.ప్రభుత్వం కల్పించిన సదుపాయాలతో తమ వ్యాపారాలను విస్తరింప చేసుకుంటూ అధిక లాభాలు పొంది అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కృష్ణన్, జడ్పిసీఈఓ సుభాషిని,డిపిఓ తరుణ్ కుమార్,పంచాయతీరాజ్,ఈఈ శ్రీనివాస్ రెడ్డి,ఏపిడి నర్సింహులు,డిపిఎం శ్రీనివాస్,ఎల్‌డిఎం రాం బాబు,ఎంపిడివోలు ,ఎంపిఓలు,ఎపిఓలు,ఏపిఎంలు,పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

**-బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు**

**-గుండ్లపోచంపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా**



గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 17. ప్రభాతవార్త ః**

తెలంగాణ సీఎం కేసీఆర్ అబద్దపు వాగ్దానాలతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు విమర్శించారు. అర్హులందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో నాయకులు గురువారం ధర్నా నిర్వయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలకు అందిస్తామన్న పథకాలలో ప్రచారమే తప్ప ఆచరణలో చేసిందేమి లేదని ఆరోపించారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సేవ మరిచి స్వలాభం కోసం పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. దళిత బందు పథకంపై గొప్పలు చెప్పుకునే నేతలు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ఎంతమందికి దళితబందు పథకాన్ని ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి రెండు సార్లు గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ 9 సంవత్సరాలు గడుస్తున్నా అర్హులకు ఎందుకు ఆ ఇండ్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే మాత్రమే బిఆర్‌ఎస్‌కు ఉచిత పథకాలు గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, పార్టి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయులు శ్రీనివాస్, రవీందర్ గౌడ్, కిషన్, శివరాజ్, అర్జున్ బాబు, అశోక్, హనుమంతు, మహేష్, శ్రీధర్, విక్రం, వెంకటేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అందరికి న్యాయం

**-24న చేవెళ్లలో భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం**

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఈనెల 24న చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈసభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే హాజరుకానున్నట్లు తెలిపారు. గురువారం షాబాద్‌లోని ఆన్‌మోల్ గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పీసీసీ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన చేవెళ్లలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసభలో మల్లిఖార్జున ఖర్గే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని, పార్టీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తారని, స్థానికులకే టికెట్లు ఇస్తారన్నారు. చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు పామెన భీంభరత్, పీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, జిల్లా అధికార ప్రతినిధి గౌరి సతీష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరాం, మహిళా అధ్యక్షురాలు అశ్విని, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు మధుసూదన్‌గుప్త, ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అశ్వక్ అలీ, చంద్రయ్య, గౌరీశ్వర్, గౌతం, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

## జిల్లాలో మాదకద్రవ్యాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ హరీష్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :**



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ హరీష్

జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, ఎక్సైజ్, అటవీ, వ్యవసాయ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులకు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణకు వ్యవసాయ, అబ్కారీ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, గంజాయి వంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణా, వినియోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ వానాకాలం సీజల్లో ఎవరైనా రైతులు గంజాయి పంటను సాగు చేసినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలతో పాటు రైతు బంధును నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి మానసిక వైద్యులతో ప్రత్యేక పర్యావేక్షణ చేపట్టాలని తెలిపారు. యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు, రైతు వేదికలలో రైతులకు, ఇతర ప్రజల సమూహా ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పట్ల నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ డీఈఓ సుశీందర్‌రావు, డీసీపీ మురళీధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని బిజెపి ధర్నా



పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని ధర్నా చేస్తున్న ఆపార్టీ నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని కోరుతూ పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి రెండు సార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించకుండా తాత్సరం చేస్తుందని అన్నారు. ఇకనైనా అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వామన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కునాయక్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కె. శోభారెడ్డి, జిల్లా నాయకులు కల్యాణ్ నాయక్, శివ, కె. దామోదర్ రెడ్డి, పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అజయ్ యాదవ్, గుండె నరేశ్, వీరారెడ్డి, తరుణ్ నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### మున్సిపల్‌లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలి: చైర్మన్



పోచారం మున్సిపల్ అన్నోజిగూడ 5 వ వార్డులో గుంతలు పడిన చోట మట్టిపోయిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని 5 వ వార్డులో గురువారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా వార్డులోని సూర్య నగర్, సత్యసాయినగర్, సాయిగణేశ్ నగర్ కాలనీల్లో పర్యటించగా పలుచోట్ల రోడ్లు గుంతల మయంగా ఉండటంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు రోడ్డుపై మట్టి పోయించినట్లు తెలిపారు. వార్డుతో పాటు మున్సిపల్‌లో ఎమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, నల్లవెల్లి మురళి, తిలక్ నాయక్, సంతోశ్ నాయక్, కె. శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నీటి సమస్యపై పట్టించుకునే నాథుడే లేడు



శివాజీనగర్ కాలనీలో మంచినీళ్లను పోస్తున్న నల్ల వెంకట్‌రెడ్డి

**కీసర, ఆగస్టు17, ప్రభాతవార్తః** గత నెల రోజులుగా ప్రజలకు నీళ్ల రాక చాలా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మేడ్చల్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కీసర గ్రామంలోని శివాజీనగర్ కాలనీ, నందినినగర్ కాలనీ ప్రజలకు తన సొంత ఖర్చుతో నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి సుమారు నెల రోజులు కావస్తున్నా మరమ్మత్తులకు నిధులు కేటాయించకపోవడం వలన ఇన్ని రోజులు సమయం పడుతుందన్నారు. దీనిపై మంత్రి మల్లారెడ్డి పట్టించుకోకపోవడం దుర దృష్టం అన్నారు గ్రామాలలో ప్రజలకు నీరు లేకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు కూడా ఏమి చేసేది లేదు అని చెబుతున్నారని అన్నారు. త్వరగా పను లు పూర్తి చేసి ప్రజలకు నీరు ఇవ్వకపోతే ఇక్కడే ధర్నా చెప్పారు. ఇప్పటికైనా దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి ఇట్టి సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**కీసర, ఆగస్టు17, ప్రభాతవార్తః** విద్యార్దులు కష్టపడి చదవాలని కిమ్స్ ఫౌండేషన్ రీజెర్చ్ సెంటర్ చైర్మన్ భుజంగరావు అన్నారు. గురువారం కీసరలోని మహత్మాజ్యోతి బాపులే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల కళాశాల కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ సీపిఐ తెలంగాణ సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను మహత్మాజ్యోతి బాపులేబీసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కార్యదర్శి మల్లయ్య భట్టు, సిపిఐ తెలంగాణ సీఎస్ఆర్ ఐటిసి పిఎస్‌పిడి వైస్ ప్రెసిడెంట్ కో కన్వీనర్ ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ కళాశాలల నుండి ఎంతో మంది విద్యార్దులు నీట్, జేఈఈలకు ఎంపికయ్యారని ఇటీవల ప్రభుత్వం ద్వారా వివిధ సంస్దల కింద 800 కంటే ఎక్కువ పాఠశాలలు, కళాశాలలు స్దాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ సుభోద్ సింగ్, సిపిఐ తెలంగాణ డైరెక్టర్ సమీయుద్దీన్, కళాశాల ప్రిన్సిపల్ మారుతీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుడు శ్యామప్ప మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం



బీఆర్ఎస్ కార్యకర్త శ్యామప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**కొడంగల్, అగస్టు 17ప్రభాతవార్త** బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా వ్యవహరిస్తు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు మృతిచెందిన కార్యకర్త పెద్దింటి శ్యామప్ప కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే పట్నం అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన పెద్దింటి శ్యామప్ప మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం రావులపల్లిలో శ్యామప్ప మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులున్నారు.

### రేపు మేడ్చల్ మండల పరిషత్ సమావేశం

**మేడ్చల్, ఆగస్టు 17. ప్రభాతవార్త ః** మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని రేపు (19 వ తేది) ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి అధ్యక్షతన నిర్వయించనున్నట్లు ఎంపిడిఓ పద్మావతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు నిర్వయించే ఈ కార్యక్రమానికి మండల శాఖ అధికారులు, సభ్యులు హజరు కావాలని కోరారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన నేత కెఎం పాండు

### ఒకేషనల్ జూనియర్ కళాశాల భవనం ప్రారంభోత్సవంలో మంత్రి మల్లారెడ్డి



కెఎం.పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

**దుండిగల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రాజకీయ పితామహుడు కెఎం.పాండు 78వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ సొంత నిధులు 1కోటి రూపాయలతో నిర్మించిన కెఎం.పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కెఎం.పాండు 20 సంవత్సరాలు సర్పంచ్‌గాను, మేడ్చల్ పంచాయతీరాజ్ సమితి వైస్ ప్రెసిడెంట్‌గాను, కుత్బుల్లాపూర్ మున్సిపల్ ప్రథమ చైర్మన్‌గా మూడు దశాబ్దాలపాటు ప్రజలకు సేవలందించారన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఎమ్మెల్యే వివేకానంద్ తండ్రి జ్ఞాపకార్థం నియోజకవర్గం పరిధిలో పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఒకేషనల్ కళాశాల భవనం నిర్మాణం చేపట్టడం గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఒకేషనల్ జూనియర్ కళాశాల, త్వరలో నిర్మించబోతున్న డిగ్రీ, మెడికల్‌కళాశాలలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు కళాశాలలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాండుకు ఘన నివాళి**

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 17 ప్రభావార్త :** జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్ హాల్ వద్ద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెఎం.పాండు విగ్రహానికి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

**మాదిగ సంక్షేమ సంఘం చైతన్య భవనం ప్రారంభం..**

కుత్బుల్లాపూర్ గ్రామం హరిజనవాడలో కెఎం. పాండు జ్ఞాపకార్థం ఎమ్మెల్యే వివేకానంద్ సొంత నిధుల రూ, 9.50లక్షలతోనిర్మించిన మాదిగ చైతన్య సంక్షేమ సంఘం భవనాన్ని గురువారం పాండు జయంతి సందర్భంగా మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద్, కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



అమరేంద్రకు పి.వి.రమణ రంగస్థల పురస్కారం ప్రదానం చేస్తున్న కిషన్‌రావు, హనుమంతరావు, ఆంథోనిరాజ్

### అమరేంద్రకు పి.వి.రమణ రంగస్థల పురస్కార ప్రదానం

**నాంపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో డా. పి.వి. రమణ జయంతి సందర్భంగా విశ్వవిద్యాలయ లలితకళాపీఠం పీఠాధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు సభాధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు విశిష్ట అతిథులు బిహెచ్.కళ్యాణి, మల్లాది గోపాలకృష్ణ, ఆంథోనీరాజ్, పద్మప్రియ తదితరులతో కలిసి ముందుగా డా. పి.వి.రమణ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళుర్పించి అనంతరం ప్రముఖ నాటక దర్శకుడు బి.అమరేంద్రను ఘనంగా సత్కరించి విశ్వవిద్యాలయ పూర్వ రంగస్థలశాఖాధిపతి, నాటక రచయిత, పరిశోధకుడు, అధ్యాపకుడు, నాటక నటుడు డా. పి.వి.రమణ రంగస్థల పురస్కారం ప్రదానం చేసి ఎంతగానో అభినందించి పి.వి.రమణతో తనకు పరిచయాన్ని, అనుభవాలను పంచుకున్నారు. హనుమంతరావు అధ్యక్షోపన్యాసంలో పి.వి.రమణ నాటకరంగానికి బహుముఖీన సేవలందించి తెలుగు సాంఘీకనాటకం, అత్యాధునిక నాటక ప్రభావమనే అంశంపై ఓయు నుండి పిహెచ్‌డి చేశారని, ఆయనతో రంగస్థలాన్ని పంచుకోవడం జరిగిందన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : దేవర వంశీ

**మెహిదీపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ నాయకులు దేవర వంశీ అన్నారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం బోజగుట్టలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు బస్తీ బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. బస్తీబాట సందర్భంగా అనేక సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నానని తెలిపారు. ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, వీదిలైట్లు, సీసీ రోడ్లు, చెత్త వంటి సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విదంగా స్థానికుల నుంచి డబుల్ బెడ్‌రూం, దళిత బందు, గృహలక్ష్మి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

### బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్

**సంజీవరెడ్డి నగర్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త :** బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం అమ్మవారిని గురువారం బేగంపేట డివిజన్ కార్పొరేటర్ టి. మహేశ్వరి, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు టి.శ్రీహరి ఎల్లమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు పోతురాజు కుమార్, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### దృఢమైన పనితీరును సాధించడమే లక్ష్యం

శామిర్‌పేట ఆగస్టు17, ప్రభాతవార్త : బ్యాంకింగ్ లైసెన్స్‌తో తన సేవలను విస్తరిస్తూ పని చేస్తున్న ఏకైకా లాభదాయక మల్టీ సెగ్మెంట్ ఫిన్‌టెక్ ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ దృఢమైన పనితీరును మరో త్రైమాసికంలో సాధించింది. ఒక ముఖ్యమైన మైలురాయిగా, మొదటిసారి బ్యాంక్ త్రైమాసిక ఆదాయం 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (క్యూ1 ఎఫ్‌వై 24)లో రూ.400 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే ఇది 41శాతం వృద్ధి చెందింది. అదే విధంగా ఏడాది నుంచి ఏడాదితో పోల్చితే 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో బ్యాంక్ లాభాలు 143శాతం పెరిగాయని వెల్లడించింది.

### డబుల్ బెడ్‌రూము ఇళ్ల కోసం బిజెపి ధర్నా

**అల్వాల్, ఆగస్టు 17 ప్రభాతవవార్త:** పేద బలహీనవర్గాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నేతలు ధర్నా చేశారు. అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సర్కిల్ మూడు డివిజన్లుకుచెందిన నేతలు ధర్నాలో పాల్గొన్నారు. ఓల్డ్‌అల్వాల్‌లో సుమారు తొమ్మిది సంత్సరాలు క్రితం ఇళ్ల కోసం శంఖుస్థాపన చేశారని నేతలు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదని తెలిపారు. జిహెచ్ఎంసి ఎన్నికలు ముందు ఓట్లు కోసం అధికార పార్టీ నేతలు హడా విడి చేసి మరిచారన్నారు. వందలాది ధరఖాస్తులకు అతీగతీలేదని విమర్శిం చారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రజలను పక్కదారి పట్టించ డానికి యంత్రాంగం ప్రయత్నాలు చేస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేవరకు ఓట్లు అడిగే హక్కు అధికార పార్టీకి లేదని తెలిపారు.



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

### రూ. 44 లక్షలతో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** జైస్వాల్ గార్డెన్ ప్రాంతంలో 44 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే గోల్నాక డివిజన్‌లో కూడా మరిన్ని అభివృద్ధి పనులు త్వరగా చేపడతామన్నారు.

**వినాయక విగ్రహ నిర్మాణ ప్రారంభ పూజ చేసిన ఎమ్మెల్యే**

కాచిగూడ యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏడాది ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వినాయక నవరాత్రుల ఉత్సవాల కోసం ఏర్పాటు చేసే గణేష్ నిర్మాణాల ప్రారంభానికి గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఉమారమేష్‌తోకలిసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. శుభ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్న శ్రీసాయిబాబా వారి బృందం సభ్యులను ఆయన అభినందించారు.

### ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, ఏ.బాలకుమార్, చిట్టిమళ్ళ శ్రీనివాస్, రవిశంకర్, చిట్టిమళ్ళ సిహెచ్.శ్రీనివాస్, టి.రవి, న్యాయవాది సురేందర్‌గుప్త, మామిండ్ల శ్రీనివాస్, పల్లెర్ల రమేశ్, లక్ష్మీ వెంకటప్రసాద్, సహ అన్నదాతలు తమ్మన కృష్ణమూర్తి, ప్రొద్దుటూరి నర్సింహారావు, సౌజన్యంతో ఈ కార్యక్రమంజరిగింది. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

### ప్రముఖ గాయకులు పారిజాత, ప్రవీణ్‌లకు అభినందన సత్కారం

**చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** గంగోత్రి స్వచ్ఛంద, సాంస్కృతిక ఫౌండేషన్ కోకన్వీనర్ సురేశ్ కడాలి, ప్రధానకార్యదర్శి దేవాన్ష్, ఉపాధ్యక్షురాలు, సుజాత ఆధ్వర్యంలో ప్రాగ్నిక ఫౌండేషన్, ప్రాగ్నిక ఆర్ట్స్ వ్యవస్థాపకులు పారిజాత, ప్రవీణ్‌లకు అభినందన సత్కార కార్యక్రమం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా సికింద్రాబాద్ సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ టి.వెంకటరెడ్డి, జిల్లా సహకార అధికారి పద్మ, సినీ నేపథ్యగాయనీ, నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి, 'గానసర్వతి' అఖిల, శ్రీరామచంద్రశేఖర్, కల్చరల్‌టీవీ, సిటీ కల్చరల్ సెంటర్ అధినేత ఎన్.పురుషోత్తమ్ గౌడ్ తదితరులు పాల్గొని సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఎన్నెన్నో జన్మలబంధం మీది మాది' పేరుతో సంగీత విభావరి కార్యక్రమం జరిగింది.

### సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**నిజాంపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** నిజాంపేట నగరపాలక సంస్థ 20వ సాధరణ సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా జరిగింది. మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇంజినీ రింగ్, పరిపాలన, పట్టణప్రణాళిక, హార్టికల్చర్, పారిశుధ్యం, ఆరోగ్యం వంటి విభాగాలకు ఆమోద ప్రతిపాదనలు, ఆయా డివిజన్ల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, అసంపూర్తిగా ఉన్న పనులకు కావాల్సిన నిధులు, మౌలిక వసతులు, స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా స్వచ్ఛ నిజాంపేటదిశగా చర్యలు, కాలనీల్లో నెలకొని ఉన్న సమస్యలు తదితర అంశాలపై చర్చ నిర్వహిం చారు. ఈసంద్బంగా మేయర్ మాట్లాడుతూ నిజాంపేటను ఆదర్శంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా ప్రణాళిక బద్ధంగా ముం దుకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ రామక్రిష్ణ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

**సైఫాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బి.ప్రవీణ్‌కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు గురువారం సంఘం కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.నర్సింగ్ తదితరులు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ నియామకంతో సంఘం మరింతగా పటిష్టమవుతందన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

### శ్రీనిధి కళాశాలపై అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో శ్రీనిధి అక్రమాలపై పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎబివిపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** కార్పొరేట్ ఫీజు దోపిడికి పాల్పడుతున్న శ్రీనిధి యూనివర్సిటీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఉప్పల్ జిల్లా కన్వీనర్ అఖిల్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో గురువారం శ్రీనిధి అరాచకాలపై ఏబీవీపీ నాయకులు పోస్టర్‌ను విడుదల చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల అనుమతి లేని యూనివర్సిటీని సృష్టించి విద్యార్థుల నుంచి అడ్మిషన్లు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని అఖిల్ ఆరోపించారు. శ్రీనిధి వ్యవహారంపై విద్యాశాఖ మంత్రి సభితా ఇంద్రారెడ్డి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు స్పందించకుండా మాయమాటలు చెబుతున్నారని ప్రభుత్వ పెద్దలు శ్రీనిధి యజమాన్యానికి సహకరిస్తున్నారని ధ్వజమెత్తారు. ధనార్జనే ధ్యేయంగా శ్రీనిధి యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి చివరి సంవత్సరం ఫీజు కూడా వసూలు చేయడం సిగ్గుమాలిన చర్య అని 287 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీనిధి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనిధి అటానమస్ కళాశాలలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని మరోచోటకు వెళ్లే వారికి ఫీజు, సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వాలని లేని యెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మనోహర్, అఖిల్, ఎల్‌బీనగర్ విభాగ్ కన్వీనర్ టెక్నికల్ కన్వీనర్ సచిన్, ఘట్‌కేసర్ నగర్ కార్యదర్శి భాను, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను మోసం చేస్తున్న కళాశాలపై చర్యలు చేపట్టాలి

-శ్రీనిధి నిర్లక్ష్య వైఖరి..విద్యార్థులకు న్యాయం చేయాలి

-శ్రీనిధిపై కేసు నమోదు చేయాలి: లక్ష్మణ్




ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీనిధి కళాశాల యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీనిధి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. యూనివర్సిటీ అనుమతి పొందకుండా శ్రీనిధి కళాశాల యాజమాన్యం 280 మంది విద్యార్థులను చేర్చుకొని ఫీజులు వసూలు చేసిందన్నారు. విద్యార్థుల విలువైన సంవత్సరం కోల్పోకుండా న్యాయం చేయాలని ఇతర కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకునేలా ఉన్నత విద్యామండలి కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, సహాయ కార్యదర్శి చిన్న, ఉపాధ్యక్షులు హరీశ్, ఘట్‌కేసర్ మండల నాయకులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు ఆరోగ్యబీమా పాలసీలు చేయిస్తా: మల్లన్న

**ఘట్‌కేసర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తుందని క్యూన్యూస్ అధినేత చింతపండు నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్య శ్రీవాసవీ కళ్యాణ మండపంలో గురువారం గ్రామపంచాయతీ కార్మికులకు ఆయన 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 250 మందికి నెలరోజులకు సరిపడా వంట వస్తువులను మల్లన్న అందజేశారు. ఈసందర్భంగా గ్రామాల వారిగా పంచాయతీ కార్మికులు మల్లన్నను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కర్రె గణేశ్, ఏఐటీయూసీ, సీఐటీయూ జేఏసీ జిల్లా నాయకులు శివబాబు, చింతల యాదయ్య, కల్లూరి జయచంద్ర, సబిత, ఈశ్వర్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### నీటిపైపు లైనుకు సిమెంట్ మరమ్మతు పనులు

-ఎంపిపి, అధికారుల పరిశీలన



శామీర్‌పేట్ వంతెన వద్ద నీటి పైపు లైనును పరిశీలిస్తున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, అధికారులు

**శామీర్‌పేట్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** శామీర్‌పేట్ వద్ద మంచినీటి పైపులైను పగిలి నీటి సరఫరా నిలిచిపోవడంతో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మిషన్ భగీరథ పైపులైను పగిలి గత 16 రోజులుగా ఘట్‌కేసర్ మండలానికి నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కా రానికి అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సిమెంట్ కాంక్రీట్ వేసి పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టారు. ఎంపిపి అధికారులతో కలిసి అక్కడే ఉండి పనులు జరిగేలా చూస్తూ వారితో కలిసి భోజనం చేశారు. 16 రోజులుగా నీరు అందక ప్రజలు అవస్థలు పడుతుం డగా మంత్రి మల్లారెడ్డి పట్టించుకోవడం లేదని, అధికారులు కూడా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఎంపిపి విమర్శించారు. అధికారులు నీటి పైపుకు మరమ్మత్తులు చేయడానికి నిధులు కేటాయించడంలో జాప్యం చేస్తున్నారని పూర్తిస్థాయిలో నీటి పైపు లైను మరమ్మత్తు పనులు చేయకుంటే అక్కడే కూర్చొని ధర్నా చేస్తామని జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరిం చాలని ఆయన డిమాండ్ చేశారు.

### విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి...మరొకరికి తీవ్ర గాయాలు

-మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

-భారీగా మోహరించిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఒ అపార్ట్మెంట్ వద్ద విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన గురువవారం సాయంత్రం 6గంటల సమయంలో ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మంచాల మండల పరిధిలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన రామావత్ హరి(28) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మరో యువకుడు ఆంగోత్ మోహన్ (35)కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మన్నెగూడలోని మహోనియా ఆసుపత్రికి గాయాలైన యువకున్ని తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. ఈ ఇద్దరు ఓ ప్రైవేటు విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద రోజు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. నూతన అపార్ట్మెంట్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే క్రమంలో ఈ ఘటన జరిగింది. మృతదేహంతో తమకు న్యాయం చేయాలంటూ..కుటుంబ సభ్యులు ఘటన జరిగిన అపార్ట్మెంట్ వద్ద ఆందోళనకు దిగారు. దీంతో భారీగా పోలీసులు మోహరించారు. విద్యుత్ అధికారులపై, కాంట్రాక్టర్‌పై మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రఘువీర్ రెడ్డి తెలిపారు.

# అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి



నాగారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

**కీసర, ఆగస్టు17, ప్రభాతవార్తః** అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు బిజెపి ఆధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి మాట్లాడుతూ రాంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 258లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను రాంపల్లి పనిముట్లు సంఘానికి, గ్రామస్తులకు 10 శాతం వాటా ఇస్తామని హమీ ఇచ్చిన కేటీఆర్ ఇచ్చిన హమీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని ప్రజలకు కూడా అధిక శాతం ఇండ్లు ఇవ్వాలని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తారని పేద ప్రజలకు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు ఒక పేద కుటుంబానికి కూడా డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయలేని చేతకాని ప్రభుత్వం అని తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూంలు వచ్చేలాగా రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ నుండి ఉద్యమాలు తీవ్రతరంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బుద్ధ వరం లక్ష్మీ, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యశేఖర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి, జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి భువనేశ్వరి, జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు చిట్యాల శ్రీనివాస్‌రెడ్డి, మాధవరావు, ఏనుగు మనీశ్వర్‌రెడ్డి, తీపి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, కొండబోయిన నాగరాజు యాదవ్, కార్యదర్శి జూపల్లి నరేష్, కిసాన్ మోర్చ అధ్యక్షులు కొండేటి లక్ష్మారెడ్డి, యువమోర్చ అధ్యక్షులు ఏనుగు మహేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, పులి జయప్రకాష్, గంద్ర కమలాకర్, కొండేటి రాజశేఖర్‌రెడ్డి, మల్యాల మధుగౌడ్ పాల్గొన్నారు.

## ఖానాపూర్ గ్రామంలో పంటల పరిశీలన



**తలకొండపల్లి ఆగస్టు17,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో వరి ,పత్తి,మొక్క జోన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పంటలపై తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివ రించారు.ప్రధానంగా మొక్కజోన్న పంటలో కత్తెర పురుగు గుర్తిం చడం జరిగినది వీటి నివారణకు హిమామెక్టివ్ బెంజోయేట్ లీటర్ నేటికి 2జీ చొప్పున పిచికారి చేసుకోవడం వలన నివారించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్,రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**తలకొండపల్లి ఆగస్టు17,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధి లోని రాంపూర్ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు మరియు నట్టల నివారణకు టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,పశుసం వర్ధక శాఖ అధికారులు,వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, మ ధు నరసింహ రెడ్డి,యువనాయకులు కాకి కుమార్,జంగిల్ తది తరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి దోకూరు ప్రభాకర్ రెడ్డి సహకారం

**-శాలువాతో సత్కరించిన గుడి నిర్వాహకులు**



**తలకొండపల్లి ఆగస్టు17,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి కావలసిన స్టీల్ మొత్తం గుడి నిర్వాహకులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరూ దైవచింతన అలమర్చుకోవాలని అన్నా రు.ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి మనిషి ప్రశాంతత లేకుండా జీవిందచే కాలంలో మనిషికి ప్రశాంతత దొరకాలంటే దేవాలయం ఒకటే అన్నారు.ప్రతి ఒక్కరిని చల్లగా చూస్తూ రక్షణగా ఎల్లప్పుడూ మా గ్రామాన్ని కాపాడాలని పోచమ్మ వారిని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నా అన్నారు.అనంతరం పోచమ్మ గుడి నిర్వాహకులు మాట్లాడు తూ...గ్రామానికి ఏ సహాయ సహకారాలు కావాలన్న తను ముం దుటారని అమ్మవారి గుడి నిర్మాణానికి అడిగిన వెంటనే తనవంతు గా గొప్ప సహాయ సహకారాలు అందించినందుకు పోచమ్మ అమ్మ వారి ప్రభాకర్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను ఎల్లవేళల రక్షణగా ఉంటూ చల్లగా చూడాలని ఆయన రాజకీయాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగే లాగా కరుణాకటాక్షాలు చూపించాలని గ్రామానికి మరింత సహాయ సహకారాలు అందించే విధంగా ఆయన ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి, కోడిగంటి రమేష్,గుడి నిర్వాహకులు,గ్రామస్థులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన బుడుగ జంగం సంఘం నాయకులు



బుడగ జంగం సంఘం నాయకులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే

**శంషాబాద్ ఆగస్టు17,ప్రభాతవార్త :**
బేడ బుడగ జంగాల సంఘం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.మున్సిప ల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,బేడ బుడగ జంగాల సం ఘం గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షుడు చదువుల రామస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.చదువుల రామస్వామి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.కళా రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కళాకారులు అనేకమంది ఉన్నారని వారికి పలు సంఘం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శంషాబాద్ మండల విభాగం అధ్యక్షుడు రాములయ్య,యూత్ అధ్యక్షుడు కుమార్,సంఘం సభ్యులు జంగ స్వామి,మాణిక్యం ,లక్ష్మణ్,కేశవులు ,జంగస్వామి,స్వామి, రామ చంద్రి,వరప్రసాద్,జంగయ్య,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు మగ్గం వర్క్‌లో శిక్షణ

**శంషాబాద్ ఆగస్టు17,ప్రభాతవార్త :**
శంషాబాద్‌లోని ముచ్చింతల స్వర్ణ భారతి ట్రస్ట్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తం గా నిర్వహిస్తున్న 30 రోజుల మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందే వారు దరఖాస్తు చేసుకోవాలని స్వర్ణ భారత్ ట్రస్ట్ ఓ ప్రకటనలో కోరింది.19 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారు శిక్షణ పొందడానికి అర్హులు అని తెలిపారు.ఈ నెల 21వ తేది నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.ఆసక్తి గల వారు తమ ఆధార్ కార్డు ,రేషన్ కార్డు మూడు పాస్ పోర్టు సైజ్ ఫో టోలతో సంప్రదించాలని తెలిపారు.అభ్యర్థులకు ఉచిత భోజనం ఉచిత శిక్షణ,వసతి కల్పించడం జరుగుతందని తెలియజేశారు.శిక్షణ పొందే వారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలని వివరించారు.

## వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 17,(ప్రభాతవార్త):**
చిన్నారులకు వ్యాధి నిరోదక టీకాలు తప్పని సరిగా వేయించాలని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్ కమ్మరి భూపాలచారి అన్నారు. గురువారం గ్రామంలో కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాది నిరోదక టీకాల వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు వ్యాది నిరోదక టీకాలను ఉచితంగా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎల్కిచర్ల పాఠశాల విద్యార్థులతో పాటు గాలిగూడ, వీరన్నపేట గ్రామాలకు చెందిన విద్యార్థులకు టీకాలు వేసినట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎన్ఎంలు నవనీత, జంగమ్మ, ఆశ వర్కర్లు మరియమ్మ, సర్వీన్, సువర్ణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సర్పంచ్ భూపాలచారి

# కేంద్ర, రాష్ట్ర దగాకోరు ప్రభుత్వాలను గద్దెదించడానికి ప్రజలు సిద్ధం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయడానికే గృహలక్ష్మీ పథకం
- ఫరూఖ్‌నగర్ మండల బూత్‌స్థాయి నాయకుల సమావేశం
- షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనపై, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పాలనపై ప్రజలు పూర్తిగా విశ్వసం కోల్పోయారని, ఈ దగాకోరు ప్రభుత్వాలను గద్దెదించడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబం ధించిన బూత్ లెవల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో షాద్‌నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లప ల్లి శంకర్ మాట్లాడుతూ... రెండు పర్యాయాలు గెలిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ప్రజలను అన్నివిధాలుగా నమ్మించి నట్టేటా ముంచారని ఆయన ఆరోపిం చారు. పేద ప్రజలను, నిరుపేదలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ది చెబుతారని ఆయన అన్నారు. ప్రస్తుతం అక్కడక్కడ ప్రజలు ఎమ్మె ల్యేలను, మంత్రులను ప్రశ్నించడం కూడా మనం చూస్తున్నామన్నారు. బూటక పు వాగ్దానాలతో ప్రజలను మోసం చేయడం ఈ ప్రభుత్వానికే సాధ్యమయ్యాం దని ఆయన దుయ్యబట్టారు. గత నెలలో భారీ వర్షాలు కూరవడంతో నియోజక వర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేదలు తమ ఇండ్లు కూలిపోయి దీనావస్థలో ఉంటే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

అధికార పార్టీ ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ యా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ తరుపున తమ వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.

**ఓటర్ల జాబితను పరిశీలించడానికి చురుకైన కాంగ్రెస్ కార్యకర్తలు.**

రాష్ట్రంలో, దేశంలో ఉన్న ఓటర్ జాబితాల్లో చాలా అవకతవకలు నెలకొని ఉన్నా యన్న ఉద్దేశ్యంతో ఎన్నికల కమీషన్ అధికారులు ప్రతి పార్టీ తరుపున బూత్ లెవల్‌లో బీఎల్ఓలను నియమించుకోవడానికి అవకాశం ఇచ్చిందని వీర్లపల్లి శంకర్ అన్నారు. అందులో భాగంగానే షాద్‌నగర్ నియోజకవర్గంలో సహితం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుమతితో ప్రతి గ్రామంలో బూత్ లేవల్ స్థాయిలో చూరుకైన కాంగ్రెస్ కార్యకర్తలను నియమించుకోవడం జరిగిందని, ఓటర్ల జాబితాలో నెలకొన్న సమస్యలను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలిం చి ఎన్నికల అధికారుల సహాకారంతో పనిచేయడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో, మున్సిపాలిటీల పరిధిలోని బూత్ లేవల్‌లో ఓటర్ల జాబితాలో బోగస్, చనిపోయిన వారి ఓట్ల వివరాలు పూర్తి సేకరించి ఎన్నికల అధికారులకు అందజేసేలా కాంగ్రెస్ నాయకు లకు దిశానిర్దేశం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీపీ సీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 24న చేవెళ్ల భారీ బహిరంగ సభకు తరలిరావాలి



శంకర్‌పల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశం

**శంకర్‌పల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**
ఈ నెల 24న చేవెళ్లలో జరిగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ మంత్రి గడ్డం ప్రసా ద్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసిం హారెడ్డి పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్‌ను ప్రకటిస్తారని తెలిపారు. శంకర్‌పల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకు ల సమావేశం గురువారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పాల్గొన్న గడ్డం ప్రసాద్, చల్లా నరసింహారెడ్డి మాట్లా డుతూ రెండు లక్షల మంది కార్యకర్తలు, నాయకులతో చేవెళ్ల భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. చారిత్రాత్మక ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటనకు ఈ సభ వేదిక అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పిసిసి జనరల్ సెక్రెటరీ మధుసూధన్‌రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, ఉదయ్ మోహ న్‌రెడ్డి, భీమ్‌భరత్, దర్శన్, వసంతం, ఆంజనేయులు, ప్రశాంత్‌కుమార్, మహ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను శుక్రవారం షాబాద్‌లో నిర్వహి స్తున్నట్లు మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రం లోని గౌడ సంఘం భవనంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి గౌడ సంఘం నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## గాలికుంటు నివారణకు టీకాలు వేయించాలి



పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
పశువులకు గాలికుంటు వ్యాధులు వ్యాపించకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశువైద్య సిబ్బంది రైతులకు సూచించారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట, సాయిరెడ్డిగూడ తదితర గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ.... సీజన్‌లో వ్యాపించే రోగాలను అరికట్టేందుకు ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పశువులకు సకాలంలో టీకాలు వేయించి వ్యాధుల నుండి రక్షించుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది బాలరాజు తదితరులు ఉన్నారు.

## మైసమ్మ దేవాలయానికి రూ.లక్ష విరాళం



మాట్లాడుతున్న జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పోలారం గ్రామంలో గత కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న మైస మ్మ దేవాలయం నిర్మాణానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి రూ.1లక్ష విరాళం ప్రకటించారు. షాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ జముకమ్మలు గ్రామస్థులతో కలిసి గ్రామ సమస్యలను ఆయనకు వివరించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవ ర్చుకోవాలన్నారు. పోలారం నుండి మల్లారెడ్డిగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు త్వరలోనే మంజూరయ్యేవిధంగా చూస్తానన్నారు. పంచాయతీ కొత్తగా ఏర్పడిన నేపథ్యంలో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వలకు అవసరమైన మరో రూ.10లక్షల నిధులు అంజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శివకు మార్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దివాకర్, యాదయ్య, రవి, యాదగిరి, రాజు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేస్తున్న సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

**కడ్తాల్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గతంలో విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికురాలు మాసనోళ్ల మన్నెమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి స్థాని నేతలతో కలిసి మన్నెమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయతీకి తనవంతుగా ఎనలేని సేవలు చేశారని, నిబద్ధత గల కార్మికురాలుగా ప్రతిరోజు గ్రామంలో వారి సేవలు అందించారని గుర్తు చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మనెమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి గ్రామ పంచాయతీ తోడుంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, వార్డు సభ్యులు మల్లయ్య, నాయకులు జహంగీర్ అలీ, ముత్తికృష్ణ, యాదయ్య, బిక్షపతి, జంగయ్య, రాజు, శ్రీకాంత్, శివ, బాబులు, సాయిబాబా, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పాటలు చిరస్మరణీయం



సంతాపసభలో పాల్గొన్న చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామస్తులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 17,(ప్రభాతవార్త):**
ప్రజా గాయకుడు దివంగత గద్దర్ పాటలు చిరస్మరనీయమని చేగిరెడ్డి ఘనాపూర్ సర్పంచ్ శివమౌళి అన్నారు. గురువారం గ్రామంలో గద్దర్ సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ తొలిదవ ఉద్యమంలో గద్దర్ పాడిన పాటలు ఉద్యమానికి ఎంతో ఊపునిచ్చాయని అన్నారు. తన పాటలతో తెలంగాణ ప్రజలను ఏకం చేసిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. ఆయన ఉద్యమకారునిగా ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, కృష్ణయ్య, రాములు, రాంచంద్రయ్య, సాయిలు, కుమార్, సందీప్, బాలయ్య, వెంకటయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఓటు హక్కు వినియోగంపై 5కే రన్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ అనం తరెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 19న ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ఆధ్వ ర్యంలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ఈ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనం తరం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు.18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు

## ఆపరేటర్‌కు మెమో జారీ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 17,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట సబ్ స్టేషన్‌లో విధులు నిర్వ హిస్తున్న ఆపరేటర్ నర్సింహా అనే కథనం వార్త దినపత్రికలో వార్త ప్రచురితం అయింది. దీనికి స్పందించిన విద్యుత్ ఏఈ రవికుమార్ నర్సింహకు మేమో జారి చేసినట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్షం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇంకెప్పుడు ఇస్తారు?

**- బిజెపి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా**

**- హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు**



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, డబుల్‌బెడ్ రూం ధరఖాస్తు దారులు

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నాటి నుంచి రాష్ట్రంలో నిరుపేదలు డబు ల్ బెడ్ రూంల కోసం ఎదురుచూ స్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇంకా బీదవారిపై దయ చూపడం లేదని బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణ ఎంపీడీ ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టా రు. ఈ ధర్నా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, షాద్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, రాష్ట్ర యువ నాయకుడు మిథున్‌రెడ్డి, ఆశోక్‌లు డబుల్ బెడ్‌రూం ధరఖాస్తుదారులతో కలిసి హాజరయ్యా రు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... గత రెండు పర్యాయలు గెలుపొందిన బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్రంలో బీద ప్రజలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవాచేశారు. ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు కట్టుకోవడానికి డబ్బులు ఉంటాయని కాని, బీద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టివడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా అని వారు ప్రశ్నించారు. దేశంలో నరేంద్రమోడీ బీద ప్రజల కోసం ఎన్నో ఇండ్లు కట్టిస్తుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలను పూర్తిగా విస్మరించారని వారు దు య్యాబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకోవడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన అది బీద ప్రజలకు దక్కకుండా పోతుందని వారు అన్నారు. ముఖ్యంగా దళిత బంధు తీసుకొచ్చి అధికార పార్టీ నాయ కులకే ఇచ్చుకున్నారని వారు అన్నారు. ఇక నిర్మించిన ఇండ్లు సహితం వారికే కట్టబెట్టేలా ఉన్నారని వారు వాపో యారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వకపోతే షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అదేవిధంగా పట్టణ ముఖ్యకూడలిలో రాస్తా రోకోలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంకనోళ్ల వెంకటేష్, మోహన్‌సింగ్, లష్కర్ నాయక్, శ్రీనివాస్ చారి, జె.నర్సింహ్మా, కుదుముల బాలరాజ్, మణికంఠ, సాయిబాబా, హరి భూషణ్, కాసోజు శివ, శ్యాం సుందర్, సాయిగౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఉద్యమ కమిటీ కో కన్వీన్‌గా నర్సింహ ముదిరాజ్

**కందుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకమిటి కో కన్వీన్‌గా కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామాకి చెందిన కాకి పెద్ద నర్సింహ్మాముదిరాజ్ నియమితులైనారు. నియామక పత్రాన్ని మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతు ఉద్యమకమిటీ నియోజకవర్గం కో కన్వీనర్‌గా నియామకం కావడం భాద్యతను మరింత పెంచిందన్నారు. ఉద్యమకారునిగా బిఆర్ఎస్ ప్రతినిధిగా భాద్యతలు నిర్వహించడం జరిగిందని నేడు ఉద్యమకమిటీ లో భాద్యతలు అప్పగిండం వలన మరింత భాద్యత పెరిగిం దన్నారు. ఈ అవకాశం ఇచ్చిన పెద్దల నమ్మకాన్ని వమ్ముచేయకుండా తెలంగాణ ప్రజలకు ఉద్యమకారులకు ప్రయో జనం కలిగే బాద్యతలు నిర్వహించడం జరుగుతుందని నర్సింహ్మా తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కోకన్వీనర్‌గా బాద్యతలు ఇచ్చిన మంత్రి సబితాఇంద్రారెడ్డి కి సహకరించిన పెద్దలకు నాయకులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.



మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న నర్సింహ్మా ముదిరాజ్

## అక్రమ అరెస్టులకు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన



**తలకొండపల్లి ఆగస్టు17,ప్రభాతవార్త :**
తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు చలో ఎస్పిడి కార్యాలయం హైదరాబాద్ ముట్టడి సందర్భంగా బుధవారం జరిగినటువంటి అక్రమ అరెస్టులకు నిరసనగా గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఎంఆర్‌సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీశైలం,ఉపాధ్యక్షుడు మల్లేష్,కార్యదర్శి మల్లేష్,కోశాధికారి విజయ్,మహిళ అధ్యక్షురాలు యాదమ్మ,కార్యదర్శి సక్కు బాయి,కెజిబివి సిబ్బంది,ఎంఆర్‌సి బృందం,సిఆర్‌పిలు,తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరానికి సిమెంటు బెంచీల బహూకరణ



సాయిబాబా మందిరానికి సిమెంటు బెంచీలను బహుకరించిన కందూరి జ్యోతి, చంద్రకుమార్ దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని సాయిబాబా మందిరానికి శంకర్‌పల్లి నివాసి, మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కందూరి జ్యోతి, చంద్రకుమార్ దంపతులు వారి తల్లిదండ్రుల పేరు మీద పది సిమెంటు బెంచీలను అందజే శారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బానూరి వెంక ట్‌రాంరెడ్డి, నరోత్తంరెడ్డిలు మాట్లాడుతూ ఆలయానికి సిమెంటు బెంచీలు ఇవ్వ డం ఎంతో పుణ్య కార్యక్రమమని అన్నారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు కూర్చునేందుకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఇందుకు ఆలయ కమిటీ తరఫున చంద్రకుమార్ దంపతులను సన్మానించి, వారికి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కందూరి శివకుమార్, రాజ్‌కుమార్, రవిశంకర్, హరి నాథ్, పూర్ణచందర్, సురేశ్, డా.సంపత్‌కుమార్, మహిళలు లీల, సునీత, సంతోషి, అనిత, మాలిక, తదితరులు పాల్గొన్నారు.


## CAUTION NOTICE

That General Public are hereby informed that our clients **(1) Putti Dathraj (died as per L.R), (2) Putti Ramdas, S/o Muthyalu, aged 64 years, occ: business, (3) Putti Keshavulu, S/o Muthyalu, aged 62 years, occ: business,** (4) Smt. Putti Padmavathi, W/o Late P. Shiva Kumar, aged 48 years, **(5) Putti Chandrakanth,** S/o Late P. Shiva Kumar, aged 33 years and (6) Putti Hemanth Kumar, S/o Late Putti Dathraj, aged 37 years all R/o H.No. 12-1-455, Seetharambagh, Hyderabad have filed O.S No. 1700 of 2022 (old O.S No. 1340 of 2016) against **Chanchala Srinivas** for Declaration of Ownership and Possession, Declaration of alleged Gift Settlement Deed bearing Document No. 5444 of 2013 as Null and Void and Consequential Relief of Injunction on the file of Hon'ble II Additional Senior Civil Judge – Cum – II Assistant Sessions Judge, Medchal – Malkajgiri District, Malkajgiri and after full trial Hon'ble Court was pleased to pass Common Judgment in O.S No. 1700 of 2022 (old O.S No. 1340 of 2016) and O.S No. 1618 of 2022 (old O.S No. 916 of 2017) decreeing our clients suit i.e., O.S No. 1700 of 2022 on 28-07-2023 in our favour and against defendant and operative portion of the same is as follows: "Common Judgment pronounced vide separately typed one. In the result, suit in O.S. No. 1700/2022 (Old O.S. No. 1340 of 2016) is decreed with cost in favour of plaintiffs declaring plaintiffs to be owner of suit schedule property and **Declaring Registered Gift Settlement Deed Bearing No. 5444/2013 dated 21.12.2013 as Null and Void document and inoperative in law.** The plaintiffs are entitled for consequential Perpetual Injunction Decree restrai ning defendant or his men from interfering with possession of plaintiffs over the suit schedule property. In the result, suit in O.S No. 1618/2022 (OldO.S.No. 916 of 2017) is dismissed with costs".

**SCHEDULE PROPERTY**

As covered in Gift Settlement Deed – which is declared as Null and Void. All that piece and parcel of the open plot in gramkantam admeasuring 180 square yards or 150.4 square meters (out of 274 square yards) situated at Annojiguda village, Pocharam Grampanchayath, Ghatkesar Mandal, Ranga Reddy District and bounded as and by: **North** :15' feet wide road, **South** : Open land of Balagoni Rajaiah, **East** : House of Golla Bikshapathi, **West** : House of Ch Aruna & N. Shankariah As such General Public are hereby cautioned not to negotiate, transact or enter into any sort of agreement with **Chanchala Srinivas or his henchmen with respect to above Schedule Property** and if they do so they would be doing it at their own risk and it shall deemed invalid under the eye of law and it will amount to contempt of court order and our clients would be constrained to initiate appropriate proceedings against them. Hence this Caution Notice.

**SUDHAKAR RAO KULKARNI (2938)**
**RAJESH KULKARNI**
**RAKESH KULKARNI**
**ADVOCATES**
**H.No. 5-1-193, Jambagh, Hyderabad-95**
**9959360401, 7799116901, 9885792197**
**AP/80-A/1976-77, TS/963/2010, TS/1258/2016.**

